
# ముత్యాల హారం

— సైబ పరంధాముడు



తడుస్తున్న చీకటి - పిహోజ్ఞాపకాలు - హోరు పిల్చుకునెట్టగదిలో చల్లని గాలి - దెయ్యాల కథ వింటున్నట్లుగా వాతావరణం మైకంలో ఊగిసలాడి పోతూ చిమ్నీ కల్లింతజేసి చూడసాగింది కేన్వాసు పైని చిత్రం రంగులు పుల్కుకుంటోంది జారవిడుస్తున్న వస్త్రాల్లో వేదన - నదిలోకి దిగబోతూ ఓ యువతి విశీకాంత సర్వసమ్మోళనం చేస్తుందేమో హాయిగా ఉంది.

తలుపు తట్టుకోసాగింది. నిలిపించుకోనట్టుగా చేతిలోని కణిక కదలసాగింది. మళ్ళీ ..మళ్ళీ.

'బాబూ చీకట్లు చీలుస్తూ ఓ స్వరం. ఈ సారి శాజేస్ వణికింది.

'ఎవరు లాభం లేదనిపించి పలికాను .జవాబు లేదు.

తలుపు ఇంకా బాదుకుంటోంది. వేళగాని వేళ, ఆ అరుపులో జీరవోయిన గొంతు తడిసి ముద్దయి పైకొస్తున్న ఆర్తనాదం. ఊరికి ఉత్తరాన అన్నట్టుగా సంఘానికి మరీ దూరంగా ప్రశాంతంగా ఉంటున్న నా ఈ గుడిసెలోకి - ఎవరూ ఎరగని నా కొరకు వచ్చిందీ ఎవరై ఉండొచ్చు. ఆలోచించే సమయాన్నిగూడా ఇవ్వలేక మళ్ళీ చప్పుడు.

తలుపు తీశాను. సంయమని శరీరంలోకి నొచ్చుకొని ఉప్పెనలా గది ఆక్రమించింది ఈదురుగాలి బయట హోరున వర్షం మసక మసగ్గా గదిలో దోబూచులాడ్తూ మెరుపులు

"హమ్మయ్యా ..' ఊపిరి పీల్చుకుంది. లోనికొచ్చి తలుపు గడియపెట్టిన శాస్త్రి.

నిశ్చలా చూశాను. తడిసిన బట్ట ఒంటి నంటి పెట్టుకొని ఉంది, అక్కడక్కడున్న చిరుగుల్లోంచి బంగారం శోభ బయటపడసాగింది. ఎవరు దీపం పెట్టుకున్నారో ఏమో చిదిమినట్టగా బుగ్గలపై గాట్లు. ఇక చూడలేకపోయాను.

"చూడండి నేను మీకేవిధంగా సహకరించగలను' దండెంపైని తువ్వాలు తెచ్చిచ్చాను.

"విజంగానా, మీరునాకు సహాయం చేయగలరా లేదా చెప్పేంతవరకూ మొహం ముడ్చుకొని వెనక్కి తగ్గరు గదూ"

కళాహృదయం మీరెరుగరు - కాబోలు, అది మరొకరి ఆనందం అభిమానం అంతేకాదు ఆలంబన కొరకు ఎప్పుడూ పాటుపడుతుంది'

'నాకీగదిలో స్థానం కావాలి .."

దబ్బున తలపై అటకపైని పుస్తకాలు పడ్డాయి. ఎలుకని పట్టుకున్న పిల్లిఎగిరి పారిపోయింది

'తప్పదు అమె మాటలు తడబడ్డాయి, అయినా విషయాన్ని సూటిగా చెప్పింది

ప్రేలుతప్ప మరో సింహాసనంలేదు గదిలో.

'కూర్చోండి...' చాప పరచి కుంపటి వెలిగించాను. 'క్షమించాలి మీరు ఏమి అనుకోకపోతే' ఏదో మాట్లాడాలన్న తాపత్రయం నాది.

బెదురుచున్న చూపులు వాల్చుకుంది, వణికిపోతూంది ఆమె. మోకాళ్ళు ముడుచుక్కూర్చుంది. కుంపటి వెలుతురులో, వెచ్చదనంలో పొడిమాటలు పొడిగించక అలా చూస్తూ ఉండిపోయాను

పయోధారలొలుకబోస్తూ, కలుకలు చూపెడ్తున్నాయి. ఆకసంలో మెరుపులు గాలివాటంకొద్దీ కిటికిలోంచి జల్లుకొడ్తోంది. తూగుతూ చెట్లకొమ్మలు గోణుక్కోవడం, లీలగా నక్కలు వంత పాడడం వినబడ్తోంది.

"అమ్మయ్యోవ్."

గట్టిగా వినిపించిన కేకకు అదిరిపడ్డాను, ఒంగి చాపిన కాళ్ళ మధ్యన కుంచించుకుపోయిన కుచ్ఛుళ్ళు ఎర్రబడ్డాయి ఏదో ఆవేదన-

"ఏంటండి, ఏమయ్యింది?"

మూలగా చూపించింది. ఏదో పాము సరసర వెళ్ళిపోతోంది.

'ఫర్వాలేదులే.. ఇక్కడ మామూలే. అయినా అవేమి చేయవు. ప్రేమ ఉంటే చాలు. కొందరు మనుషులకన్న అవే మెరుగు"

నా మాటలు అమెకు విస్మయం కలిగించాయో ఏమో. ఏమైతేనేం ఆమె మాట్లాడసాగింది.

"అవునండీ, కొందరు మనుషులకన్న అవేనయం మూడడుగుల దూరమున్నా..."

"మూడడుగులేంటి... ఒక్కోసారి నా కాళ్ళపై నుంచే పోతాయి, కదల కుండా ఉంటానంతే."

ముత్యాల హారం మెరిసింది నెలయేటి కిరణాలు కదిలేయి. ఆమె నవ్వి నట్టుంది. అందులో -అరువు తెచ్చుకున్న జీవం తొణికినట్టు ఆ కళ్ళల్లో మందారాలు విరిసినట్టు గమనించాను. ఆయిల్ ఫ్లోటింగ్స్‌లా కదలాడ్తున్నాయి భావాలు నా హృదయంలో.

క్షమించాలి. మీరు నొచ్చుకోకుండా ఉంటే

[మిగతా 53 వ పేజీలో]

# ముళ్ళ కిరీటం

[44 వ పేజీ తరువాయి]

ఓ విషయం... అడగనా..."

కళ్ళెత్తింది. విహ్వలత ఆ చూపుల్లో తొంగి చూచింది. నేను చెప్పకపోతున్నాను.

'మీపై ఏదో పెద్ద అఘాయిత్యం జరిగినట్లుంది వల్లమోహం చేసుకొని చీకట్లో జీవించే స్థితిలో ఉన్నారు... మీ ... మీ శరీరం అపవిత్రమై పోయింది అంతేకదూ .."

ఆ సమయంలో ఆమె ఒళ్ళు జలదరించడం. శరీరం వేదనలో వేల త్రాచుల కాట్లకు వలె ఆర్తనాదం చేయడం గ్రహించాను.

'ఛ .. అదేంకాదు" కుంపటిపైకి అరచేతులు సాచింది.

'మాటల్తో అసలు విషయాన్ని దాచ యత్నించినా ఆ కుచ్చిళ్ళ మధ్య మరకల నెలా మరుగు పరుస్తారు...'

ఆమె కళ్ళల్లో వరద పొంగాయి. ఆ మోకాళ్ళ మధ్యనుంచి గట్టిగా వెక్కిళ్ళు వినబడసాగాయి

జరిగిందానికి వగచి లాభంలేదు. మీ కభ్యంతరం లేకపోతే మీ చరిత్ర చెప్పగలుగుతారా. అవసరమైతే నేను అందులో ఓ పాత్ర సంపాదించి మీకు సహాకరించటానికి సాధన చేస్తాను." రెండు చిన్న కట్టెలు కుంపటిలో వేసి కిటికీ తలుపులు మూసి వచ్చాను.

పండుతున్న యవ్వనంలో ఉబికొచ్చే ఊహో జాలం నుండి సముద్రంలోని అలలాగా తప్పుకొన్న పైట పొటనేలకు పోయింది. చెదిరిన ముంగురులపై ఇంక చినుకులు. నుదుట సగంకరిగిన సూర్యునిలా తుడుచుకు పోయిన కుంకుమ మంటలు ప్రతిఫలిస్తున్న కనుపాపలు. గూడు గట్టిన ఆవేదనలో ఒదిగి కూర్చున్న శిల్పంలా ఆమె

"ఈ విపత్సమయంలో ఆసరా తీసికొని అనుకున్న మీకు నా కథ వినిపించకుండా ఎలా ఉండగలను. మీ సహాకారానికి కృతజ్ఞతలు..."

'అబ్బా ..నాపై ఎందుకలాంటి అభిప్రాయమేర్పడింది, ఒంటరిగా మోడుపై పక్షిలా ఉన్నారు రాకెట్టు వదిలేట్టుగా అరచినా విని ఎవరు రాలేని వాతావరణం ఇది ఒకవేళ నేనే తిరిగి అత్యాచారం చేస్తే .."

'ఆ భయం నాకు లేదు నమ్మకం గూడా లేదు. అంతటి అఘాయిత్యం చేసే ధైర్యం గూడా మీకు లేదనుకుంటాను...'

ఆ మాటల్తోపాటు చిన్న నవ్వుగూడా వెలువడడం గమనించి సంతోషం ప్రకటించాను

"...ఎందుకో మరి మీరు పురుషులైనా మీలో స్త్రీ హృదయాన్ని గ్రహించాను.'

'అంతమంచి ఆలోచన కలిగి ఉన్నందుకు కృతజ్ఞతలు. మరి మీ కథ వినిపిస్తారా'

'అనగనగా ఒక సంస్థానానికి ఒక మకుటం లేని మహారాజు అతనికో మహారాణి ఎన్ని యజ్ఞ యాగాదులు చేసినా - తీర్థయాత్రలు చేసినా వారికి సంతానంమాత్రం కలుగడంలేదు అతనివద్దొక మాలి ఉండేవాడు వానికొక పండంటి కూతుర్నిచ్చి పాపం వాని భార్య తనువు చాలించింది ఆ అమ్మాయిని చూచినప్పుడల్లా వాని అదృష్టాన్ని. పిల్ల అందాన్ని తెగపొగిడేవాడు. "మీపాప భువన సుందరిరా - నీ ఇంట్లో తప్పిపుట్టిందిరా - అసలు మిలాంటోళ్ల కాడ్ద ఉండాలి గాని .." అంటూ ఎత్తుకొని ముద్దాడేవాడు మహారాజు అందుకామాలి "మీకూతురే అనుకోండి బాబయ్యా" అనేవాడు ఆ అమ్మాయిపైని అభిమానం కొద్దీ - అంతకు - మించిన ప్రేమకొద్దీ ఆమెను పోషించసాగాడు - చదివించసాగాడు, హైస్కూలు చదువు పూర్తయే సరికి ఎదపై ఎదిగిన యవ్వనపొంగుల్తో ఉవ్విళ్ళూరించేది ఏదో వంకతో. ఆమె ఒళ్ళునిమిరే ఆ రాజు ఇక ఆపుకోలేక ఒకనాడు మహామహా వాళ్ళందర్ని పిలిపించి ఆ అమ్మాయికీ తనకూ ఎంగేజ్‌మెంట్' అని ప్రకటించాడు. 'తండ్రిలాంటి వారికిది తగదు. ఛీ సిగ్గుచేటు' అంటూ ప్రతిఘటించిన మాలిని మనసులో తెగిడా చేశాడా మహారాజు. ఇంకా జాగు చేస్తే మరేం ప్రమాదాలు ముంచుకొస్తాయోనన్న అనుమానంతో పెనుభూతమై మరునాడే బలవంతపు పెళ్ళి ఖాయంచేసి తన పంతం నెగ్గించుకున్నాడు" అక్కడితో ఆపి నాకేసి చూసింది.

'ఊఁ అమ్మమ్మకథ చెప్తున్నారు. మీ గూర్చి చెప్పమంటే అయినా...ఆపేశారేం...కథ ఇప్పుడే కదుల్తోంది, ఆ తరువాత'

ఆ తరువాత పతాక స్థాయి అంటే'

ఛ మరీ అంత త్వరలో పూర్తిచేస్తే ఎలాగండీ పుట్టగొడుగుల్లా ఇంతకీ మీకో రచయిత్రి అన్నమాట'

అన్నమాటేమండి. ఉన్నమాటే. భలేవారే సరిగ్గా ఊహించారు ఎంతైనా ఒక కళా హృదయం మరో కళా హృదయాన్ని సులువుగా గుర్తించ గలుగుతుంది నేను రచయిత్రిని మాత్రమే కాదు నటువరాలిని గూడా'

"అలాగా అభినందనలు'

'ఆఁ మరి, ఏం చేయనండీ కథను సాగదీసం నాకు చేతకాదు పోనీ సినిమా చెప్పగలరా - ఆకథ నెలా మెలికలు తిప్పాలి. పాఠకున్నెలా ఆకట్టుకోవాలి.

'సమ రచయితను కాను చిత్రకారుణ్ణి రేఖల్నెలా మెలితిప్పితే చిత్రానికందం ఆకర్షణ వస్తుందో వివరించగలను. కాని రచనలో నాకు ప్రవేశంలేదు బాగా పరిచయముంది అడిగారు కాబట్టి నాకు తోచింది చెప్తాను. కాని, ఇంతవరకు మీరెవరో మాత్రం చెప్పలేదు మరి రెట్టించి అడిగి మిమ్మల్ని నొప్పించదల్చ లేదు. ఇందాక చెప్పింది నిజంగా మీకథే ఐతే అందులోని మాలికూతురు మీరై ఉండాలి అలా అనుకొని ఆ కథను సంక్షిప్తంగా నా ముగింపు చెప్తాను... మాలి కూతుర్తో మహారాజుకు పెళ్ళయి పోయింది. శోభనంనాటి రాత్రి లావాలా అతని కామం పెల్లుబికింది ఆమె అందులో దహించుకు పోయింది అంతవరకు పెంచిన మమకారం పామై తన్ను కాటు వేసినందుకు కాదు కంటిపెలుగులా తన్ను చూచుకుంటున్న, తనపై ఎన్నో ఆదర్శాల్ని పెంచుకుంటున్న కన్నతండ్రి ప్రాణాల్ని తన కొరడా కొస కేలుజేసిన కసాయివానిపై ప్రతీకారం ఏ ఇంటిలిన్న అన్నాన్ని విషంగామార్చి ఆ ఇంట్లోనే వెళ్ళగక్కాలన్న తపన. అంతే, దాని పరిణామం అప్పుడే ముసురులోనున్న వానగూడా ప్రతీకార భావనతో విజృంభించింది. తనివితీరి. కానరాని స్వర్గసౌఖ్యాల్లో తేలిపోతున్న మహారాజు తెరచుకున్న నోట్లో పైట దోపించింది వెంటనే రొమ్ముల్లో ప్రక్కనున్న పళ్ళపళ్ళెంలోని కత్తి దూసుకుపోయింది. వాతావరణం కలుషితమై పోయింది .. ఉరుములు. పిడుగులు. ఇక అక్కడ లిప్తకాలం గూడా నిలువలేక గడిదాటి, ఊరువిడిచి పొలాలుగడిచి, అడవిలో మారుమూల ఉన్న ఇలాంటి ఒక ఇంటోకి ప్రవేశించింది...'

అంతవరకు చెప్పి ఆమెను పరీక్షించాను. ఊపిరి వల్ల ఛాతీ ఉగిసలాడుతోంది. కారు చీకటిలాంటి ఆ కన్నుల్లో కాంతి రేఖ పొడిచింది.

'బాగుందండి ఊఁ ..మున్ముందేం జరిగుంటుంది."

ఉత్సుకత ఉత్సాహం ఆ కంఠంలో పెనవేసుకున్నాయి.

"ఏం జరుగుతుందా . ఊఁ .." కాస్త ఆలోచించాను. ఏం చెప్పాలా అని.' ఇక్కడేం జరిగిందో అదే అంటే ఈ గదిలోని సంఘటన."

"అయినా కథ పూర్తి కాదుగా..."

'నిజమే మరి మీరు కథ నెత్తుకొనే పద్ధతి బాగోలేదు. నాకు నచ్చలేదు. అయినా ముగింపుకోసం ఈ కథావస్తువుకు శుభం' మాత్రం పలకలేను. మరి వినండి ఆమె నావంటి కళాకారుని శరణు జొచ్చింది. అసలు విషయాన్ని మరుగుపర్చి తన గూర్చి మరేదో చెప్పింది"

"అదిగూడా చెప్పండి' అదో జిజ్ఞాస, ఆకళ్ళల్లో ఆ కంఠంలో.

ఆమె చెప్పినట్లే చెప్తాను. "నేనెక్కడ పుట్టానో ఎరుగను బుద్ధివచ్చినప్పటినుండి చిల్డ్రన్స్ హోంలో పెరగసాగాను అడపాదడపా సూపరింటెండెంట్ వద్దకు కొందరు మగరాజులు వస్తుండేవారు. ఏం మాట్లాడుకునేవారో గాని నవ్వులు మాత్రం పడగళ్ళ వానలా వినిపించేవి. ఎదపై యవ్వన శోభ లుబికే సరికి నాకా వాతావరణం విషవాటికలా తోచింది. అప్పటికే సూపరింటెండెంట్ కొందర్ని నాతో పరిచయం చేయడం వాళ్ళ వెకిలి ప్రవర్తన వెగటనిపించింది. అంతే ఒకనాటి అర్ధరాత్రి ఎవరికీ చెప్పా పెట్టక..."

'బాగుందండీ చాలా బాగుందండీ ఆ తరువాత కథ కొంత నేను చెప్తాను మీకభ్యంతరం లేకపోతే..."

"మంచి వారేనే...మీరు కదా ఇంత వరకు రావాలని నా ద్వారా చెప్పించింది అందుకు నా అభ్యంతరమేంటి చెప్పండి

"... బయట హోరున గాలివాన. మసిబారిన ప్రపంచం అందుకని ఆ రాత్రికి తన తల దాచుకోనిస్తే వేకువ వేళకి మరెక్కడో తన జీవితాన్ని వెతుక్కోబోతానని కళాకారుణ్ని ప్రార్థించిందా స్త్రీ

తరేంటి ఖర్మ ఒక్కంత దాచుకోండి మెచ్చినంత మేర నచ్చినంత కాలం హాయిగా ఉండండి

అందుకు నాకేం కష్టనష్టాలేవు! అన్నాడతడు.

ఆమె 'సరే' నంది ఆమెనతడు మోడల్‌గా ఉపయోగించుకొని మంచి చిత్రాలు గీశాడు. ఆమె గృహిణిలాఅతనికి సహకరించింది. కొన్నాళ్ళ కిద్దరు భార్యాభర్తలయ్యారు ఎలా ఉందన్నట్టున్నాయి ఆమె చూపులు.

"ఫరవా లేదు కాని నాదో అనుమానం కదా ప్రారంభానికి ముగింపుకు ఏదో అవినాభావ సంబంధ ముండాలి ..మరి మీరు సుఖాంతం చేశారు. అదే నాకు నచ్చ లేదు, మరి నేను చెప్తాను వినండి. కొన్నాళ్ళలా ఆ రెండు హృదయాలు మీరన్నట్టుగానే ఆనందంగా స్పందించసాగాయి. కొన్ని ఉత్తమ కళాఖండికల సృష్టి జరిగింది ఆ సంతోషం ఝుంఝుంలో గత స్మృతులు సమసి పోయాయి. ఆ వేదన లంతరించాయి ఒకనాటి దుర్దినోదయాన ఆ చిత్రాల ప్రదర్శన నగరంలోని కళాభవనంలో జరిగింది. పోలికలు గుర్తించిన పోలీసు శాఖ ప్రశంసల వర్షంలో కళాకారునితో పాటు తడుస్తున్న ఆమెను బంధించింది, సంస్థానాధీశు హత్యనేరాన్ని వివరించింది..."

పిడుగు పైబడినంతగా అరుపు రెండుచెవులు గట్టిగా అదుము కున్నాను

"కాదు... కాగూడదు..." ఆమె ఒగరుస్తోంది

అంతవరకు జరుగుతున్న మా సంభాషణా సమయంలో ఆమె రూప చిత్రాన్ని గీశాను, దాన్ని తొందరగా గోడవారగా ఉంచి నిలబడ్డాను,

"అలా ఎన్నడూ జరగటానికి వీల్లేదు" తాండవం చేయ సాగింది

"ఏంటండి ఏం జరిగింది మిమ్మల్నేవరే మన్నారని, అలా ఉన్నారు, శాంతించండి..." ప్రాధేయపడినంతపని చేశాను ఆమె స్థిమితపడింది.

"ఆఁ... ఏమీలేదే... ఆర్టిస్టుగారూ, మీ ఆదరణకు - ఆప్యాయతకూ నిండు మనసుతో కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. నేను చెప్పిన కథకు మీ ముగింపు నాకెంతో నచ్చింది. ఇక మీ వద్ద దాచలేక నేనెవరో చెప్పుకుంటున్నాను వినండి మీరూహించినట్టు ఆ కథ నాదే. ఇక్కడికి ఆరు మైళ్ళ దూరంలో 'దామకొండ' సంస్థానముంది ఇప్పుడా సంస్థానాలంటూ ఏమిలేకున్నా అంతటి ఆస్తికి అధిపతి 'రత్నాకరరావు' ఉండేదక్కడే. కల్పించి మీరా కథను పొడిగించినా అది నాపట్ల కత్తిమొనలాగా నిజమైంది ఆరాత్రి భర్తగాగాదు కాముకునిలా నాతో తృప్తి పడ్డాను దాంతోపాటు కన్నతండ్రిని చంపించాడన్న ప్రతీకారవాంఛతోడై నన్ను అతన్ని హత్యచేయించింది. అప్పుడు వెంటనే కలిగిన భయత్కంపనాలతో అచేతనంగానే పారిపోయి వచ్చాను. తీరా మీ ముగింపులో 'పోలీసు' మాట వినేసరికి నాలో విచక్షణాజ్ఞానం జాగృతమైంది. పీరు పల్లమెరుగు. ఎప్పుడో ఒకనాటికి చేసిన తప్పును - అలాగని మాటల్తో మనసుమార్చి లేని దానికి నేను చేసింది తప్పని తోచటంలేదు. అయినా అందుకు అరదండలందుకోక తప్పదేమో మొత్తానికి ప్రతీకారం మాత్రం తీసికున్నాను. అదిగో తెల్లవారనున్నట్టుంది. నేనుగావెళ్ళి ఆశాఖవారికి పట్టుబడ్డాను. అందాక ఈ జీవి ముళ్ళకిరీటంతో స్థిమితంగా బ్రతకలేదు మీరునిశ్చింతగా ఉండండి మీరు నాచిత్రాన్నిగీయడం నేనెప్పుడో గమనించాను ఒక గొప్పచిత్రకారుని చిత్రంగా ఉండడం నాకు చాలగర్వంగా ఉంది ఎందుకో మీ పరిచయం ఎన్నాళ్ళ అనుబంధమో గుర్తుకు తెస్తోంది నాకెలాగూ ఉరిశిక్షయేను వీలుకలిగించుకొని అప్పుడప్పుడు మీ దర్శనం కలిగించండి నాకా ఆత్మ సంతృప్తిని తప్పక అందిస్తారనే ఆశ ఇక నే వెళ్తాను. సెలవు..."

తలుపు తెరచుకొంది విహంగాలి స్వాగత గీతాలు వినబడసాగాయి. వెలుగురేకలు గదిలో స్థానం తీసికొంటున్నాయి ఆమె వెళ్ళిపోతోంది.

★

# నీవూ - నీచుటూ ప్రపంచం

[16 వ పేజీ తరువాయి]

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్టులో డాలరు ప్రతిష్ఠను కోల్పోయింది. చివరకు డాలరువిలువ తగించనని బింకంగా కూర్చున్న నిక్సన్, విలువతగ్గింపును ఒప్పుకొనక తప్పలేదు.

ఇటుదేశంలో వియత్నాం, లావోస్, కంబోడియాలలో నిక్సన్ అనుసరిస్తున్న యుద్ధవిస్తరణ విధానానికి తీవ్రమైన నిరసన వ్యక్తమైంది, ధరలు విపరీతంగా పెరిగాయి నిరుద్యోగం పెరిగింది, అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా ఎగుమతుల కన్నా దిగుమతులే ఎక్కువయ్యాయి

తాను చేపట్టిన సైనికతత్వవిధానమూ, యుద్ధవిస్తరణవిధానమూ అమెరికాను సంక్షోభంనుండి రక్షించలేకపోయాయన్న వాస్తవాన్ని గుర్తించ నిరాకరిస్తున్నాడు నిక్సన్. తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్న అమెరికా ప్రజల దృష్టిని మళ్ళించడానికి గాను, లేని కమ్యూనిష్టు ప్రమాదాన్ని వారికి చూపుతున్నాడు అమెరికా మహా అగ్రరాజ్యంగా తన పాత్రను నిర్వహించడానికి సైనికతత్వం అవసరమని, అమెరికా ప్రజలకు జాతీయదురహంకారతత్వాన్ని ప్రబోధం చేస్తున్నాడు, కాని అమెరికా ప్రజలు నిక్సన్ జాతీయ దురహంకార విధానాన్నీ, యుద్ధవిస్తరణ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

యుద్ధవిస్తరణా, సైనికతత్వ విధానం వలన ఉద్యోగావకాశాలు పెంపొందిస్తానని నిక్సన్ ప్రజలకు ఆశ చూపుతున్నాడు,

అదే నిజమైతే, మరి వియత్నాంనుండి ఈ సంవత్సరాంతంలోపు అమెరికా సేనలను ఉపసంహరిస్తానన్న వాగ్దానాన్ని ఎలా చెల్లించగలడు? అంతర్జాతీయ ఉద్రిక్తతా, ప్రచ్ఛన్న యుద్ధమూ, లేదా యుద్ధ పరిస్థితులూ ఉండనిదే అమెరికా మారణాయుధాల ఏదేశానికీ అవసరముండదు. అందువల్లనే తన ఆయుధాల వ్యాపారం పెరుగుదలకు, అంతర్జాతీయ ఉద్రిక్తతా, యుద్ధపరిస్థితులూ నిక్సన్‌కూ, అమెరికా కవసరం, ఈ వాస్తవాన్ని తతిమ్మా దేశాలు గుర్తించాలి.

చైనాకీ వాస్తవం తెలిసినప్పటికీ, తన ప్రాబల్య విస్తరణకు, తోటి వియత్నాం ప్రయోజనాలకు హానికరంగా అమెరికాతో చెట్టాపట్టాలు సాగించడం శోచనీయం. అమెరికా యుద్ధోన్మాదానికి ఆజ్యం పోసే విధానాన్ని చైనా చేపట్టడం మరింత శోచనీయం.

ఈ బడ్జెటును బట్టి భారత దేశానికి ఆర్థిక సహాయం చేసే సూచనలు లేవంటున్నారు అది మరీ మంచిది. ఆర్థిక సహాయం పేరున, ఇంతవరకు అమెరికా భారత దేశంపై మన ప్రయోజనాలకు హానికరమైన ఎలుకు బడివి సంపాదించింది. అమెరికా మనలను అనేక రాజకీయ ఒత్తిళ్ళకు గురి చేసింది. మన కాళ్ళపై మనం నిలవాలని దృఢ నిర్ణయం తీసుకుని ఆత్మవిశ్వాసంతో, స్వతంత్రంగా ముందడుగు వేయడానికి బదులు, యింతవరకూ భారత దేశం విదేశ సహాయంపై ఎక్కువ ఆధారపడింది. దానివలన భారతదేశ పురోగతిబాల కుంటుపడింది.

ఈ వాస్తవాన్ని భారత ప్రభుత్వం గుర్తించింది. విదేశ సహాయంపై ఆధార పడకుండా ఉండాలని భారత ప్రధాని చెబుతున్నారు. అమెరికా సహాయం కోసం ఆత్రుత పడకుండా, ఆ సహాయం ఆగిపోయిందని బెంబేలు పడిపోక, భారత ప్రభుత్వం దృఢదీక్షతో, విదేశ సహాయాన్ని పొందకుండా, దేశాన్ని ముందుకు తీసుకు పోవాలి అట్టి దృఢ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం చేయగలదని ఆశిస్తున్నాను,

